RNI NO :Title-Code :-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

ప్రచురణ : హైదరాబాద్, మంగళవారం 20-2-2024 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 148 పేజీలు : 4 వెల : 5-00




మహాశివరాత్రికి వస్తున్న అజయ్ దేవగన్ 'షైతాన్'

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103




## ఇందిరమ్మ రాజ్యంలో

తెలంగాణ బిడ్డలకు అన్యాయం

సోనియా, ఖర్గేలకు కవిత లేఖ




## కేంద్రం మరో కీలక నిర్ణయం?..

- ఇక ఎలోన్ మస్క్‌దే ఆలస్యం!




## లోక్‌సభ ఎన్నికలు..

కాంగ్రెస్‌కు అఖిలేష్ యాదవ్ ఆఫర్

# రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో చర్చ

- హస్తినలో సీఎం రేవంత్
- లోక్‌సభ అభ్యర్థులు, నామినేటెడ్ పోస్టుల భర్తీపై స్పష్టతకు చాన్స్.. కేబినెట్ విస్తరణపై కూడా చర్చ జరగొచ్చన్న వాదన
- హైకమాండ్ గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఎన్నికల కోడ్‌లోపే కొత్త మంత్రుల ప్రమాణం!
- లేదంటే పార్లమెంటు ఎన్నికల తర్వాతే..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు కూడా..
- సూర్జేవాలా కుమారుడి వివాహానికి హాజరు
- నేడు కేంద్ర ఆర్థిక మంత్రి, నిర్మలా సీతారామన్‌తో భేటీ
- మరో కేంద్రమంత్రి గడ్కరీ, పార్టీ నేతలనూ కలిసే చాన్స్



హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త

రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలు ఢిల్లీ వెళ్లారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం సాయంత్రం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో హస్తిన చేరుకున్నారు. సీఎం రేవంత్ తదితరులు ఏఐసీసీ కీలక నేత రణ్‌దీప్ సూర్జేవాలా కుమారుడి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మంగళవారం పార్టీ పెద్దలను కలిసే అవకాశమున్నట్టు టీపీసీసీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కె.సి.వేణుగోపాల్ సహా వీలును బట్టి మరికొందరు పెద్దలతో వీరు సమావేశమవుతారని తెలుస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కూడా కలిసి రాష్ట్రానికి అందించాల్సిన ఆర్థిక సాయంపై వినతిపత్రం ఇవ్వనున్నట్టు సమాచారం. అలాగే మరో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

మూడు కీలకాంశాలపై చర్చ ఉంటుందా?

సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు మరో మంత్రి ఢిల్లీ బయలుదేరడంతో రాష్ట్ర కాంగ్రెస్ వర్గాల్లో పలు రకాల చర్చలు జరుగుతున్నాయి. ఈ ముగ్గురూ పార్టీ హైకమాండ్‌ను కలిసి మూడు కీలకాంశాలపై చర్చించే అవకాశముందని టీపీసీసీ వర్గాలంటున్నాయి. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంతో పాటు నామినేటెడ్ పోస్టుల గురించి హైకమాండ్‌తో చర్చించిన తర్వాత కొంత స్పష్టత వస్తుందని తెలుస్తోంది.

మూసీ ప్రక్షాళనకు

# వేగంగా అడుగులు

వీలైనంత త్వరగా పనులు ప్రారంభించాలని ఆదేశించిన రేవంత్‌రెడ్డి



నదీపరీవాహక అభివృద్ధిపై సీఎం సమీక్ష

మొదటగా క్లీనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచన

హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త

మూసీనది ప్రక్షాళన, అభివృద్ధి ప్రాజెక్టుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సోమవారం నానక్‌రాంగూడలోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసీ ప్రాజెక్టుపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూసీ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెచ్‌ఎండీఏ కమిషనర్ దానకిశోర్, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు నగరంలోని 55 కిలోమీటర్ల మార్గంలో ఉన్న మూసీనదీ పరీవాహక ప్రాంతాలు సరిహద్దులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ప్రక్షాళనకు చేపట్టాల్సిన చర్యలపైనా చర్చించారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా తొలగించాల్సిన నిర్మాణాలపైన కూడా ఈ సందర్భంగా చర్చించినట్టు తెలిసింది. అనంతరం సీఎం మాట్లాడుతూ వీలైనంత త్వరగా మూసీ అభివృద్ధి ప్రాజెక్టు ప్రారంభించేందుకు కసరత్తు చేపట్టాలని అధికారులకు చెప్పారు. మొదట క్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు.

## ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు



రాజన్న సిరిసిల్ల జర్నలిస్ట్ వార్త: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బోయి నపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గాంధీజీ, ఛత్రపతి శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరు వేల బస్సులు కేటాయించామని పేర్కొన్నారు. అందుకే గ్రామాల్లో ఈ నెల 25 వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## చంద్రబాబు, లోకేష్? కుర్చీలను ఎప్పుడో మడతపెట్టేశాం: పేర్ని నాని



కృష్ణా: జర్నలిస్ట్ వార్త2019లో చంద్రబాబు, లోకేష్? కుర్చీలను మడతపెట్టేశామని అన్నారు మాజీ మంత్రి పేర్ని నాని. 2024లో కూడా మళ్లీ వాళ్ల కుర్చీలు మడతపెట్టి ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతారని వ్యంగ్య అస్త్రాలు సంధించార. ఊరూరా షామియానా కంపెనీలో కుర్చీలు అద్దెకు తెచ్చుకోవడం వల్ల ఉపయోగం లేదని..మీ సమావేశాల్లో ఖాళీగా ఉన్న కుర్చీలు మడతపెట్టి ఎక్కడ పెట్టాలో చూసుకోండని చురకలం టించారు. గురివింద గింజకు ఒక్కచోటే మచ్చ.. కానీ బాబుకు నిలువెల్లా మచ్చలేనని విమర్శించారు. చంద్రబాబు పేరు చెప్తే.. ఒక్క పథక కూడా గుర్తుకు రాదని అ?న్నారు.

## మాది రైతు ప్రభుత్వం

- ప్రకృతి సాగు, తృణధాన్యాలకు మరింత ప్రోత్సాహం: మోదీ
- తృణధాన్యాలపై భారీగా పెట్టుబడులకు ఇదే సమయం
- ప్రకృతి వ్యవసాయంతో మన నదులను కాపాడుకోవాలి



లక్నో/సంభాల్/న్యూఢిల్లీ:జర్నలిస్ట్ వార్త భారతీయ ఆహార ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా డైనింగ్ టేబుళ్లపై ఉండాలన్నదే మనందరి ఉమ్మడి లక్ష్యమని, ఆ దిశగా కలిసికట్టుగా కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. వ్యవసాయ రంగాన్ని నూతన మార్గంలోకి తీసుకెళ్లడానికి మన ప్రభుత్వం రైతన్నలకు తోడ్పాటునందిస్తోందని చెప్పారు. వారికి అన్ని విధాలా అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు.

## నేడే బీజేపీ విజయ సంకల్ప రథయాత్ర



హైదరాబాద్:జర్నలిస్ట్ వార్త తెలంగాణ రాష్ట్రంలో విజయ సంకల్ప రథయాత్రకు బీజేపీ శ్రీకారం చుట్టనుంది. రేపట్నుంచి (మంగళవారం) రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ విజయ సంకల్ప రథయాత్రను ప్రారంభిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ చేపట్టబోయే విజయ సంకల్ప యాత్ర గురించి వివరాలు వెల్లడించారు. 'రేపటి నుంచి విజయ సంకల్ప రథ యాత్ర ప్రారంభం కానుంది. రేపు నాలుగు యాత్రలు ప్రారంభం కానున్నాయి .కోమరంభీం యాత్ర బాసర సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో యాత్రం ప్రారంభం అవుతుంది.

లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతలో

# బీఆర్ఎస్ అధినేత బిజీబిజీ

- 22న ఢిల్లీకి కేసీఆర్?
- జేపీతో పొత్తు వార్తల నేపథ్యంలో
- దేశ రాజధాని పర్యటనపై ఆసక్తి విపక్షాల అభ్యర్థులు ఖరారైన తర్వాతే పార్టీ జాబితా
- విడుదల చేయాలని నిర్ణయం



హైదరాబాద్‌జర్నలిస్ట్ వార్త: భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఈ నెల 22న ఢిల్లీ పర్యటనకు వెళ్లే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారిగా ఢిల్లీ పర్యటనకు వెళ్తున్న కేసీఆర్ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూలుపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న పరిస్థితులు, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కుదుర్చుకుంటుందనే వార్తల నేపథ్యంలో కేసీఆర్ టూర్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. పొత్తు లేదని ఇరు పార్టీలూ చెబుతున్నా.. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తుకు అవకాశం లేదని అటు బీజేపీ, ఇటు బీఆర్ఎస్ పార్టీల నేతలు తెగేసి చెప్తున్నా.. ఆ వాదనలు, వార్తలు వస్తూనే ఉన్నాయి. కాగా కేసీఆర్ ఢిల్లీ పర్యటనలో పార్టీ ఎంపీలతో పాటు కొందరు కీలక నేతలు కూడా ఉంటారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ ఎన్నికల తరహాలో కాకుండా లోక్‌సభ షెడ్యూలు విడుదల తర్వాతే పార్టీ అభ్యర్థులను ఖరారు చేసే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. అసెంబ్లీ ఎన్నికల్లో ముందస్తుగా అభ్యర్థులను ప్రకటించడంతో జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుని విపక్ష పార్టీల అభ్యర్థులు ఖరారైన తర్వాతే బీఆర్ఎస్ అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు.

త్వరలో కీలక నేతలతో భేటీ..

విదేశీ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు బుధవారం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు మరో వారం పది రోజుల్లో వెలువడుతుందనే ఊహాగానాల నేపథ్యంలో కేసీఆర్ ఢిల్లీ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతను మరింత వేగవంతం చేసే అవకాశముంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్లమెంటు, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా బీఆర్ఎస్ పార్టీ సమీక్ష, సన్నద్ధత సమావేశాలను నిర్వహించింది.

# ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ బిడ్డలకు అన్యాయం

### సోనియా, ఖర్గేలకు కవిత లేఖ

హైదరాబాద్,ఫిబ్రవరి19: ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిప డ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతు న్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు.

దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకో

వాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.

# పెళ్లి వేడుకలో కాల్పులు.. పాక్ గ్యాంగ్‌స్టర్ మృతి



లాహోర్: పాకిస్థాన్‌లో మరో గ్యాంగ్‌స్టర్ దారుణ హత్యకు గురయ్యాడు. లాహోర్ అండర్‌వరల్డ్ డాన్, గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్ నెట్‌వర్క్ చీఫ్ అమీర్ బలాజ్ టిపును ఓ దుండగుడు కాల్చివేశాడు.ఆదివారం లాహోర్‌లోని చంగ్ ప్రాంతంలో ఓ వివాహ వేడుకకు హాజరైన అమీర్‌తోపాటు మరో ఇద్దరు అతిథులపై గుర్తు తెలియని ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. దీంతో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.
అప్రమత్తమైన ఆమీర్ సహాయకులు ఎదురు కాల్పులు జరపగా ఆ కాల్పుల్లో షూటర్ అక్కడికక్కడే మరణించాడు. గాయపడిన వారిని హుటాహుటిన జిన్నా ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ అమీర్ ప్రాణాలు కోల్పోయాడు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఆయనపై దాడికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు.కాగా 2010లో అల్లమా ఇక్బాల్ విమానాశ్రయంలో జరిగిన ఘోరమైన తుపాకీ కాల్పుల్లో ఆమీర్ తండ్రి ఆరిఫ్ అమీర్, అలియాస్ టిప్పు ట్రక్కన్‌వాలా మృతిచెందాడు. బలాజ్ తాత కూడా గతంలో గొడవలో పాత్ర ఉన్నవాడే. వీరి కుటుంబం మొత్తం హింసాత్మక చరిత్రను కలిగి ఉంది.

# భీమవరం బరిలో జనసేనాని.?

– సీట్ల పంపకాలపై సుదీర్ఘ కసరత్తు

అమరావతి,ఫిబ్రవరి19 మరో రెండు నెలల్లో ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే టీడీపీ–జనసేన కూటమి గెలుపు ధ్యేయంగా పక్కా ప్రణాళికలతో దూసుకుపోతున్నాయ్. ఇప్పటికే సీట్ల పంపకాల విషయంలో చంద్రబాబు, పవన్ మధ్య రెండు దఫాలుగా చర్చలు జరిగాయి. దాదాపుగా ఈ నెలాఖరున ఇరు పార్టీలు నియోజకవర్గాల వారీగా తమ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మరోసారి ఎమ్మెల్యేగా భీమవరం నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ చీఫ్‌కు సొంత ఇంటిని వెతికే పనిలో పడ్డారట జనసేన నేతలు. స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ విషయంలో నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నట్టు సమాచారం. ప్రజల్లో ఆ భావన ఉండకుండా చేసేందుకు సొంత ఇంటిని ఏర్పర్చుకునేందుకు పవన్ కళ్యాణ్ చూస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. మంగళవారం నుంచి రెండు రోజుల పాటు పవన్ కళ్యాణ్ భీమవరంలోనే బస చేయనున్నారు. పొత్తులు, సీట్ల కేటాయింపుల నేపథ్యంలో నేతలకు దిశానిర్దేశం చేస్తారు పవన్ కళ్యాణ్. గత 2019 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. గాజువాక, భీమవరం నియోజకవర్గాల్లో పవన్ కళ్యాణ్ పోటీ చేయగా.. ఈ రెండు స్థానాల్లోనూ ఆయన ఓటమిపాలయ్యారు. అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ–జనసేన కూటమి పోటీ చేస్తోన్న నేపథ్యంలో కేవలం ఒక నియోజకవర్గం నుంచే పవన్ పోటీ చేయనున్నారట. అది కూడా భీమవరం నుంచేనని జనసేన కేడర్ చెబుతోంది. అందుకే పవన్ కళ్యాణ్ స్థానికంగా సొంతింటిని ఏర్పర్చుకోవడంపై దృష్టి సారించారట.

# ఇద్దరు విద్యుత్ డీఈలపై వేటు

హైదరాబాద్,ఫిబ్రవరి19: విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వల్ల తెలంగాణలో ఇద్దరు డీఈలపై వేటు పడింది. హైదరాబాద్ గచ్చిబౌలి డీఈ గోపాలకృష్ణ, మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్ అయ్యారు. కాగా.. ఎల్ సీలు తీసుకోవడం, నిరంతర విద్యుత్ సరఫరాలో గోపాలకృష్ణ నిర్లక్ష్యం బయటపడంతో అతన్ని సస్పెండ్ చేశారు. ఐటీ పరిశ్రమలకు కేంద్రమైన గచ్చిబౌలి డీఈగా గోపాలకృష్ణ దీర్ఘకాలంగా కొనసాగుతున్నారు. అయితే ఆయనపై ఇంతకుముందు కూడా ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆయన అలానే కొనసాగాడు. కానీ ఈసారి మాత్రం ఆయన చర్యలను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది.మరోవైపు మిర్యాలగూడ డీఈ వెంకటేశ్వర్లు.. వ్యవసాయ విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్య పాత్ర వహించడంతో ఆయనకు వేటు తప్పలేదు. చేసిన నిర్లక్ష్యానికి తగిన మూల్యం చెల్లించుకున్నారు. మరోవైపు.. సైబర్ సిటీ, నల్లగొండ ఎస్‌ఈలకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చారు అధికారులు. దక్షిణ డిస్కం సీఎండి ముషారఫ్ అలీపై కఠిన చర్యలు తీసుకోనుంది.

# శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

– శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 ప్రధాని నరేంద్ర మోదీ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటిస్తున్నారు. సంభాల్ జిల్లాలో శ్రీకల్కి ధామ్ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీకల్కి ధామ్ టెంపుల్ నమూనాను ఆవిష్కరించారు. అనంతర సభలో ప్రసంగించారు. ఈ ఆలయాన్ని శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ నిర్మిస్తోంది. ఈ ట్రస్టుకు ఛైర్మన్ గా ఆచార్య ప్రమోద్ కృష్ణం వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శ్రీకల్కి ధామ్ నిర్మాణ్ ట్రస్ట్ ఛైర్మన్ ఆచార్య ప్రమోద్ కృష్ణం పాల్గొన్నారు. భారీగా భక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ వేడుకలో పలువురు సాధువులు, మత పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజల స్ఫూర్తితో మరో పవిత్ర స్థలానికి శంకుస్థాపన జరిగిందని ప్రధాని మోదీ అన్నారు. ఆచార్యులు, సాధువుల సమక్షంలో గొప్ప కల్కి ధామ్‌కు శంకుస్థాపన చేసే అదృష్టం తన లభించిందన్నారు. భారతీయ విశ్వాసానికి కల్కి ధామ్ మరో గొప్ప కేంద్రంగా అవతరిస్తుందని నమ్మకం ఉందని తెలిపారు.

# కేంద్రం మరో కీలక నిర్ణయం?..

– ఇక ఎలోన్ మస్క్‌దే ఆలస్యం!



భారత్ మార్కెట్‌లోకి టెస్లా కార్ల రాక ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఎలక్ట్రిక్ కార్ల ప్రియులకు శుభవార్త. కేంద్రం దిగుమతి సుంకంపై ఇచ్చే రాయితీని పొడిగించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.అదే జరిగితే అపర కుబేరుడు ఎలోన్ మస్క్‌కు చెందిన టెస్లా సంస్థ భారత్‌లో అడుగు పెట్టడం దాదాపూ ఖరారైనట్లేనని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.రూ .30 లక్షలు (36,000 డాలర్లు) మించిన ఎలక్ట్రిక్ కార్లపై రాయితీ దిగుమతి సుంకాన్ని 2–3 సంవత్సరాల పాటు పొడిగించాలని కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే టెస్లా భారత్‌కు రాక సుగమైనట్లే. కాగా, కేంద్రం దిగుమతి సుంకంపై రాయితీలను కొనసాగిస్తే ఎలక్ట్రిక్ వాహనాల ధరలు తగ్గడమే కాకుండా, విదేశీ వాహన తయారీ సంస్థలు భారత్‌లో తమ తయారీ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.ఇక కేంద్రం ఇంపోర్ట్ డ్యూటీపై నిర్ణయం తీసుకోనుందనే వార్తల నేపథ్యంలో.. టెస్లా ఇప్పటి వరకు భారత్‌లో టెస్లా ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంక్ గ్యారెంటీలను అడుగుతోంది. తాజాగా పరిణామాలతో బ్యాంక్ గ్యారెంటీ బదులు దిగుమతి సుంకం తగ్గింపుపై కేంద్రంతో ఎలోన్ మస్క్ సంప్రదింపులు జరిపే అవకాశం ఉందని వెలుగులోకి వచ్చిన నివేదికలు హైలెట్ చేస్తున్నాయి.

**వంద శాతం దిగుమతి సుంకం**

ప్రస్తుత విధానం ప్రకారం కేంద్రం 40,000 డాలర్ల (రూ.33 లక్షలు) విలువ చేసే కార్లపై 100 శాతం దిగుమతి సుంకం వసూలు చేస్తుండగా.. కారు ధర 40 వేల డాలర్ల కంటే తక్కువ ధర ఉంటే 60 శాతం పన్ను విధిస్తోంది.

**దిగుమతి సుంకాన్ని 15 శాతానికి తగ్గిస్తే**

ఎలోన్ మస్క్ కేంద్రం వాహనాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతానికి తగ్గిస్తే భారత ఈవీ మార్కెట్లోకి ప్రవేశించి దేశంలో 2 బిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెడతామని హామీ ఇచ్చారు. అందుకే దిగుమతి చేసుకున్న కార్లపై రాయితీ దిగుమతి సుంకాలను తగ్గించాలని, బ్యాంకు గ్యారంటీల ఆధారంగా పాలసీని ఖరారు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**దేశీయ కార్ల తయారీ సంస్థలకు భారీ షాక్!**

ప్రస్తుతం మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా, ఓలా ఎలక్ట్రిక్ వంటి కంపెనీలు ఈవీ కార్ల తయారీలో ముందజలో ఉన్నాయి. ఈ కంపెనీలు టెస్లా అడుగుతున్న గొంతెమ్మ కోరికలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇందులో భాగంగా మహీంద్రా అండ్ మహీంద్రా కేంద్రాన్ని సంప్రదించి భారత్‌లో తయారీని పెంచేలా ప్రోత్సహకాలు అందించాలని కోరింది. ఓలా సీఈఓ భవీష్ అగర్వాల్ కూడా విదేశీ సంస్థల నుంచి ఎలక్ట్రిక్ కార్లను దిగుమతి చేసుకోవాలనే ఆలోచనను వ్యతిరేకించారు. టెస్లా, ఇతర అంతర్జాతీయ కార్ల తయారీ సంస్థలకు ప్రోత్సాహకాలను అందించడం దేశీయంగా తయారయ్యే కార్ల అమ్మకాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అన్నారు.

# ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల పెట్రోలింగ్..

సీఏఎఫ్ కమాండర్‌ను పొట్టనపెట్టుకున్న మావోలు

బిజాపూర్,ఫిబ్రవరి19 ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిజాపూర్ జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులు సాయుధ బలగాల కమాండర్ స్థాయి అధికారిని దారుణంగా చంపారు. అందిన సమాచారం మేరకు.. కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దర్బా గ్రామంలో ఆదివారం జరిగే సంతకు ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల 4వ బెటాలియన్ జవాన్లు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) 4వ బెటాలియన్ కమాండర్ తిజౌరామ్ భూర్య ఆదివారం కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధి అటవీప్రాంతంలోని సీఏఎఫ్ క్యాంప్‌నకు 200 మీటర్ల దూరంలో తన సిబ్బందితో కలిసి వంట చెరకు సేకరిస్తున్నాడు. అప్పటికే కాపు కాసిన మావోయిస్టులు ఉదయం 9.30 గంటల సమయంలో గ్రామీణుల వేషధారణలో వచ్చి ఏమరుపాటుగా ఉన్న కమాండర్ తేజో రాం బౌర్యాను అపహరించారు. అనంతరం అతని తలపై గొడ్డలితో వేటు వేశారు. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలొదిలారు. ఆ వెంటనే మావోయిస్టులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోగా రక్తపు మడుగులో ఉన్న భూర్య విగతజీవిగా ఉండటం గమనించారు. భూర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు. కమాండర్ హత్యను సీరియస్‌గా తీసుకున్న అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు ఘటన జరిగిన స్థలంలో భారీగా భద్రతా దళాలను మోహరించి, గస్తీ నిర్వహించారు. మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చేపట్టారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. కాగా, హత్యకు గురైన కమాండర్ తేజో రాం బౌర్యా స్వగ్రామం నారాయణ్‌పూర్ జిల్లాలోని భానుప్రతాపపురంగా అధికారులు వెల్లడించారు. మరోవైపు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ షరతులతో కూడిన చర్చలకు అంగీకరిస్తున్నట్లు ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ పిలుపు మేరకు ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సందర్భంలో మావోయిస్టులు ఓ కమాండర్‌ను పొట్టన పెట్టుకోవడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని సర్వత్రా చర్చజరుగుతోంది. కాగా గత నెలలోనూ ఇదే రాష్ట్రంలోని సుక్మా ప్రాంతంలో నక్సల్స్ జరిపిన దాడిలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి చెందగా, మరో 14 మంది గాయపడ్డారు. భద్రతా సిబ్బంది సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్‌లో ఉండగా టేకలగూడెం గ్రామ సమీపంలో ఈ సంఘటన జరిగింది.

# లోక్‌సభ ఎ?న్నికలు..

## కాంగ్రెస్‌కు అఖిలేష్ యాదవ్ ఆఫర్

లక్నో: 2024 లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షాలన్నీ చేతులు కలిపి 'ఇండియా కూటమి'గా ఏర్పడిన విషయం విదితమే.అయితే ఎ?న్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కాంగ్రెస్, కూటమి భాగస్వామ్య పక్షల మధ్య సీట్ల పంపకం విషయంలో చిక్కులు తలెత్తాయి. కాంగ్రెస్‌తో సీట్ల పొత్తుపై అభ్యంతరాలు రావడంతో ఒక్కో పార్టీ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటిస్తున్నాయి. దీంతో అసలు ఇండియా కూటమి వచ్చే ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తుందా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది.ఈ తరుణంలో తాజాగా ఉత్తరప్రదేశ్‌లో తమ మద్దతు కావాలంటే సమాజ్ వాదీ పార్టీ కాంగ్రెస్‌కు కొత్త షరతును విధించింది. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉండగా.. కాంగ్రెస్ పోటీ చేసేందుకు 15 స్థానాలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సమాజ్‌వాదీ వెల్లడించినట్లు సమాచారం.కాగా 2019 లోక్‌సభ ఎన్నికలలోకాంగ్రెస్ మొత్తంగా 52 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఉత్తర ప్రదేశ్‌లో కేవలం రాయ్‌బరేలీలో మాత్రమే కాంగ్రెస్(సోనియా గాంధీ) గెలిచింది.
అయితే అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయిన విషయం తెలిసిందే. అయితే ఆ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ అమేథీ, రాయ్‌బరేలీలో పోటీకి దూరంగా ఉంది.అయితే ఈసారి మాత్రం కాంగ్రెస్‌కు 15 సీట్లు ఇస్తామని సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఒకవేళ పొత్తు కుదిరితే ఇతర స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయలేదని తెలిపింది. ఈ ప్రకటనపై కాంగ్రెస? ఇంకా స్పందించలేదు. మరి ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.
అంతేగాక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రలో చేరాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ తీసుకున్న నిర్ణయం కూడా ఇప్పుడు హస్తం పార్టీ ఆఫర్ అంగీకరించడంపై ఆధారపడి ఉంది.'కాంగ్రెస్‌తో అనేకసార్లు చర్చలు జరిపాము. అనేక జాబితాలను మార్చుకున్నాము. సీట్ల పంపకం పూర్తయినప్పుడు సమాజ్ వాదీ పార్టీ వారి న్యాయ యాత్రలో పాల్గొంటుంది' అని అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు.

# చండీగఢ్ మేయర్ ఎన్నికపై సుప్రీంకోర్టు సీరియస్.. కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలను తారుమారు చేశారన్న కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకున్నందుకు చండీగఢ్ రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను ప్రాసిక్యూట్ చేయాలని పేర్కొంది.

ఆయన్ను మంగళవారం కూడా విచారణకు రావాలని తెలిపింది. అంతేగాక మేయర్ ఎన్నికకు సంబంధించిన బ్యాలెట్ పత్రాలను రేపు సుప్రీంకోర్టుకు తీసుకురావాలని ఆదేశించింది.అందుకోసం ఒక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని పంజాబ్?, హరియాణా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్?ను ఆదేశించింది. జ్యుడిషియల్? అధికారికి, రికార్డులకు భద్రత కల్పించాలని తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు బ్యాలెట్ పేపర్లు, ఓట్ల లెక్కింపు మొత్తం వీడియో రికార్డింగ్‌ను పరిశీలిస్తామని పేర్కొంది. సుచండీగఢ్ మేయర్ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. అయితే రిటర్నింగ్ అధికారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం.

నిజాయితీగా సమాధానాలు చెప్పండి: సుప్రీం
చండీగఢ్ మేయర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్? అత్యున్నత న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు. విచారణ సందర్భంగా సీజేఐ డీవై చంద్రచూడ్, జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం అనిల్ మసీహ్‌ను పలు సూటి ప్రశ్నలు సంధించింది. నిజాయితీగా సమాధానాలు చెప్పకుంటే తనపై విచారణ చేస్తామని హెచ్చరించింది. ఇది తీవ్రమైన విషయమని పేర్కొన్న ధర్మాసనం... 'మేం వీడియో చూశాము. బ్యాలెట్ పేపర్లపై క్రాస్ మార్కులు వేస్తూ కెమెరాను చూసి ఏం చేస్తున్నారు? ఎందుకు మార్కులు వేస్తున్నారు అని ప్రశ్నించింది.

ఎనిమిది బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్కులు వేసినట్లు అంగీకరించిన రిటర్నింగ్ అధికారి.. చెడిపోయిన బ్యాలెట్ పత్రాలను వేరుచేయవలసి ఉన్నందున తాను అలా చేశానని బదులిచ్చారు. 'మీరసలు బ్యాలెట్ పత్రాలను ఎందుకు పాడు చేశారు. పత్రాలపై సంతకం మాత్రం చేయడమే మీ బాధ్యత. మీరు బ్యాలెట్ పత్రాలపై ఇతర గుర్తులు వేయవచ్చని నిబంధనలలో ఎక్కడ పొందుపరిచారు' అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు.

అనంతరం చండీగఢ్ అడ్మినిస్ట్రేషన్ తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా తుషార్ మెహతా వైపు తిరిగి.. రిటర్నింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను రేపు మళ్లీ ప్రాసిక్యూట్ చేయాల్సి ఉంది. ఎన్నికల ప్రక్రియలో ఆయన జోక్యం చేసుకుంటున్నాడని సీజేఐ పేర్కొన్నారు. తాజాగా ఎన్నికలు నిర్వహించే బదులు కొత్త రిటర్నింగ్ అధికారితో ఓట్లను లెక్కించాలని తొలుత ప్రతిపాదించారు బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన తర్వాత ఈ అంశంపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

జనవరి 30న జరిగిన మేయర్ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎనిమిది ఓట్లు చెల్లవని రిటర్నింగ్ అధికారి అనిల్ మాసిహ్ ప్రకటించడంతో బీజేపీకి చెందిన మనోజ్ సోంకర్ చేతిలో ఆప్ మేయర్ అభ్యర్థి కుల్దీప్‌కుమార్ నాలుగు ఓట్ల తేడాతో ఓడిపోయారు.
బీజేపీ మైనారిటీ సెల్ సభ్యుడు మిస్టర్ మసీహ్ ఉద్దేశపూర్వకంగా ఓట్లను చెల్లుబాటు చేయలేదని ఆప్ ఆరోపించింది.

ఈ క్రమంలోనే రిటర్నింగ్ అధికారి బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. ఇందులో అతడు కెమెరాను చూస్తూ కొంతమంది ఆప్ కౌన్సిలర్ల బ్యాలెట్ పత్రాలపై ఏదో రాస్తున్నట్లు కనిపిస్తుంది.దీంతో ఆప్ కౌన్సిలర్ ఒకరు సుప్రీంను ఆశ్రయించారు. తొలుత ఈ పిటిషన్‌పై ఫిబ్రవరి 5న విచారించిన సుప్రీంకోర్టు.. అనిల్ మసీహ్ చర్య ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని పేర్కొంది

# పశ్చిమ బెంగాల్ అధికారులపై బీజేపీ ఎంపీ ఫిర్యాదు

లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ ప్రొసీడింగ్స్‌పై సుప్రీంకోర్టు స్టే బెంగాల్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరో ముగ్గురు అధికారులపై లోక్‌సభ ప్రివిలేజ్ కమిటీ విచారణపై బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ చేసిన ఫిర్యాదుపై సుప్రీంకోర్టు సోమవారం (ఫిబ్రవరి 19) స్టే విధించింది. ఫిబ్రవరి 13, 14 తేదీల్లో సందేశ్‌ఖాలీ ప్రాంతంలో జరిగిన నిరసనల సందర్భంగా ఆయనపై దాడి చేశారని ఎంపీ ఆరోపించారు. భగవతి ప్రసాద్ గోపాలిక %ఞూూ (ఔదీ% చీఫ్ సెక్రటరీ), శరద్ కుమార్ ద్వివేది %ఞూూ% (జిల్లా మేజిస్ట్రేట్, నార్త్ 24 పరగణాల జిల్లా), రాజీవ్ కుమార్ %ఞూూ (ఔదీ ఐఊూ%), డాక్టర్ హుస్సేన్ మెహెదీ రెహ్మాన్ %ఞూూ% (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బసిర్‌హత్, నార్త్ 24 పరగణాస్ జిల్లా) పార్థ ఘోష్ (అదనపు %వ్రూ%, బసిర్‌హాట్, ఉత్తర 24 పరగణాస్ జిల్లా) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై నోటీసు జారీ చేస్తూ భారత ప్రధాన న్యాయమూర్తి %ణ్% చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్లు అత్యవసర విచారణను కోరడంతో ఉదయం 10.30 గంటలకు ధర్మాసనం దీనిని మొదటి అంశంగా స్వీకరించింది. ఈరోజు ఉదయం 10.30 గంటలకు లోక్‌సభ ప్రివిలేజెస్ కమిటీ ముందు హాజరు కావాలని అధికారులను కోరినట్లు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి తెలిపారు .సందేశ్‌ఖాలీ ప్రాంతంలో సెక్షన్ 144 %జతీూజ% కింద కర్ఫ్యూ విధించబడిందని.. కర్ఫ్యూను ఉల్లంఘిస్తూ, డాక్టర్ మజుందార్, %దీజీూ% మద్దతుదారులు ఆ ప్రాంతంలో గుమిగూడారని సీనియర్ న్యాయవాదులు తెలిపారు. పార్టీ కార్యకర్తలు పోలీసు అధికారులపై దాడి చేసినట్లు వీడియో ఆధారాలు ఉన్నందున పోలీసుల దౌర్జన్యాలపై డాక్టర్ మజుందార్ ఫిర్యాదు అవాస్తవమని వారు సమర్పించారు.పిటిషనర్లు లేవనెత్తిన చట్టపరమైన అంశం ఏమిటంటే పార్లమెంటరీ ప్రత్యేకాధికారాలు రాజకీయ కార్యకలాపాలకు విస్తరించవని, అధికారులకు నోటీసులు జారీ చేయడం ద్వారా లోక్‌సభ సెక్రటేరియట్ తన అధికార పరిధికి మించి ప్రవర్తించారని పిటిషనర్లు పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి, డీజీపీ, జిల్లా మెజిస్ట్రేట్ వంటి అధికారులు కూడా దాడి జరిగిన ప్రదేశం వద్ద లేరని వారు వాపోయారు. ఫిబ్రవరి 15న డాక్టర్ మజుందార్ లోక్‌సభ స్పీకర్‌కు పంపిన ఫిర్యాదుపై త్వరితగతిన చర్యలు ప్రారంభించామని, ఈరోజు హాజరుకావాలని అధికారులకు సమన్లు జారీ చేశారని న్యాయవాదులు తెలిపారు.

# బిజెపి మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలి

## - జ్యోతి సోమయ్య సంస్కరణ సభలో పాల్గొన్న సిపిఎం నాయకులు ఎండి అబ్బాస్



పాలకుర్తి, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ మతోన్మాదం ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జ్యోతి (సంఘం) సోమయ్య సంస్కరణ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు (సిపిఎం) లో జ్యోతి సోమయ్య రైతాంగం, కార్మికులు, అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకులని అన్నారు. రాజకీయాల్లో వివిధ మార్పులు వచ్చిన నచ్చిన సిద్ధాంతం కోసం వారు మరణించేంత వరకు పని చేసిన వ్యక్తి అన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ప్రజల జీవితాల్లో మార్పు కోసం సోమయ్య పని చేశారని తెలిపారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నుండి సానుభూతిని తెలిపారు. భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, ఎర్రజెండా నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలం నుండి నేటి వరకు గ్రామాల్లో ప్రజలు పడుతున్న అనేక సమస్యల పైన స్పందించి, పోరాడే పార్టీ సిపిఎం పార్టీ అన్నారు. రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని కొనియాడారు. భూస్వాములకు, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఎర్రజెండాకు దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నల్లధనం బయటికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామన్న మాటలు నీటి మూట లాగానే మిగిలాయని గుర్తు చేశారు. ధరల పెరుగుదలను అరికట్టాలన్నారు.
ఆహార వస్తువుల నిత్యవసర సరుకుల ధరలపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై దౌర్జన్యం ఆపాలని హెచ్చరించారు. కేంద్ర బిజెపి కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ప్రజలు తిరగబడతారని ధ్వజమెత్తారు. బిజెపి ప్రజా అనుకూల విధానాలు అనుసరించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేర్చాలన్నారు. లేనియెడల ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్, బెల్లి సంపత్, గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, ముక్కెర రాజు, పనికిరా రాజు, పనికిరా భాస్కర్, ఎల్లయ్య, తోటరాజు, సోమయ్య కుటుంబ సభ్యులు జ్యోతి సోమలక్ష్మి, రవి, రజిత, రేణుక, తోటకూరి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కళాకారులకు ఉపాధి కల్పించాలి

### - సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు




పాలకుర్తి, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): నిరాధారణకు గురైన కళాకారులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు అన్నారు. సోమవారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తరువాత అనేకమంది కళాకారులు తమ ఆట, పాట, మాటలతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి అనుసరించిందన్నారు. కొంతమంది కళాకారులను నిర్లక్ష్య పూరిత, కుట్రపూరితంగా పక్కన పెట్టిందన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరాదరణకు గురైన కళాకారులకు ఉపాధి కల్పించాలని కోరారు.

## వద్దిరాజు రవిచంద్రను సత్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): ఎంపీ రవిచంద్ర రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.
ఎంపీ రవిచంద్రను దయాకర్ రావు శాలువాతో సత్కరించి అభినందించారు. తన అభ్యర్థిత్వం ఖరారు కావడానికి సహకారం అందించిన ఎర్రబెల్లి దయాకర్ రావుకు రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి లక్నవరం పర్యాటనకు అనుమతి లేదని



వరంగల్, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): మేడారం జాతర సందర్భంగా లక్నవరం పర్యటన నిలిపివేస్తున్నట్లు సోమవారం సంబంధిత అధికారులు, పోలీసులు ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈనెల 19 నుంచి 26 వరకు లక్నవరంలో పర్యాటకులకు అనుమతి లేదని స్పష్టం చేశారు. మేడారం మహాజాతరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వాహనాలు రద్దీగా ఏర్పడి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇట్టి విషయమై పర్యాటకులు గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# అతిథి గృహానికి చేరుకున్న డి.జి.పి రవి గుప్త

### - మర్యాదపూర్వకంగా కలిసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



వరంగల్, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): మేడారం సమ్మక్క సారలమ్మ జాతర బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించేందుకు సోమవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ డి.జి.పి రవి గుప్త వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిథి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు. అనంతరం డిజిపి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. వారి వెంట పలువురు పోలీస్ అధికారులు ఉన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యేని కలిసిన పర్వతగిరి ఎంపిడిఓ



హనుమకొండ, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండలం నూతన ఎంపిడిఓ బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ సోమవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వెంట పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, వడ్లకొండ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్, సరోజన, సోమవారం ఎంపీటీసీ లచ్చు నాయక్, కుందూరు వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు మోహన్ నాయక్, బూత్ కన్వీనర్ ఇనగంటి సాంబశివరావు ఉన్నారు.

# వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడతాయి

### - ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



హనుమకొండ, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): కాజీపేట మండలం మడికొండ చౌరస్తాలో మహిళా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షురాలు నీలం రజిని వేణు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రారంభిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినందుకు సంబరాలు జరుపుకుంటున్నామని చెప్పారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఆర్థిక అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుమార్లు అధికారం చేపట్టి, వడ్డీలేని రుణాలు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మహిళలను మహాలక్ష్మిలుగా గుర్తించిందన్నారు. మళ్లీ డ్వాక్రా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పొందే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు మహిళల తరపున ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ అధ్యక్షురాలు గుర్రం జ్యోతి అమర్నాథ్, రాంపేట అధ్యక్షురాలు రాజక్క, కుమ్మరిగూడెం అధ్యక్షురాలు కృష్ణవేణి, బట్టుపల్లి అధ్యక్షురాలు కవిత, అయోధ్యపురం అధ్యక్షురాలు కళ్యాణి, అమ్మవారిపేట అధ్యక్షురాలు రమ్య, మడికొండ అధ్యక్షురాలు రమ, తరాల పెల్లి అధ్యక్షురాలు సునీత, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పోరేటర్ వసకుల శంకర్, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

### - మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



ఏటూరునాగారం, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): మండలంలోని శంకరాజుపల్లి రోయ్యూరు గ్రామాల మధ్య మూడు జిల్లాల స్థాయిలో వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. సోమవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క హాజరైనారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయ అన్నారు. క్రీడలతో పాటు చదువుల్లో రాణించి, కని, పెంచిన తల్లి తండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు. మంచి మార్గాలను ఎంచుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలన్నారు. ఎలాంటి చెడు అలవాట్ల వైపు పయనించరాదని హెచ్చరించారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు పోవాలని యువతకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బ్లాక్, మండల, గ్రామ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వరంగల్ ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి

### - మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్




వరంగల్, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు టికెట్ కేటాయించాలని మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ కోరుతున్నారు. సోమవారం వరంగల్, హన్మకొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు , హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ దళితుల్లో 70 శాతం ఉన్న మాదిగ సామాజిక వర్గం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి చట్టసభల్లో ప్రాతినిథ్యం లేకుండామాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) ఆధ్వర్యంలో వరంగల్, హన్మకొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వర్ రావు , హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గార్లకు వినతి పత్రం అందజేశారు. పోయిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా మాదిగ సామాజిక వర్గం వారికి టికెట్ వచ్చేలా, అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. వారి వెంట రాష్ట్ర గౌరవ సలహాదారు సీనపెల్లి కొమురయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి సూరారపు నిరంజన్, రాష్ట్ర నాయకులు పసునూరి మనోహర్ , కంజర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎన్నికల బాండ్ల విధానం వెనక ఎజెండా!

సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎన్నికల బాండ్ల విధానంపై దేశంలో చర్చ మరింత లోతుగా సాగుతోంది. దీని వెనక బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండా ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంపన్న కార్పొరేట్ కంపెనీల నుండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మలచుకోవడం, తమ



కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ధనాన్ని పోగు చేయడం అనే ఎజెండాలో భాగమే ఎన్నికల బాండ్ల వ్యవస్థ. పన్నులు ఎగ్గొట్టి, బ్యాంకులను దివాళా తీయిస్తున్న ఈ కార్పొరేట్ కంపెనీలు అధికారంలో ఉన్న పార్టీకి విరాళాలు ఊరికే ఇవ్వవు. ఇచ్చి పుచ్చుకునే విధానం ఇది. కావాలనే ఈ కంపెనీలకు దోచిపెడితే అందులో కొంత అధికార పార్టీలకు దానం చేస్తారు. అందుకే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల విధానం క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని వాఖ్యానించింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను సుప్రీం తీర్పు ప్రతిబింబించింది. 2018 నుండి ఎన్నికల బాండ్ల ద్వారా జాతీయ, ప్రాంతీయ పార్టీలకు రూ.16,437 కోట్ల విరాళాలు అందగా, అందులో రూ.10,117 కోట్లు బిజెపి ఖాతాలోకి వెళ్ళాయంటే ఈ విధానం ఎవరి కోసం వచ్చిందో అర్ధమవుతుంది. ఇప్పటి వరకు విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ నాటికి ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, ఎవరు, ఏ పార్టీకి ఎంత మొత్తంలో జమ చేశారనే వివరాలు మార్చి 13 నాటికి బహిరంగంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశం అమలయితే పాలక బిజెపి లోగుట్టు మరింత రట్టు అవుతుంది.

దేశంలోని రాజకీయ పార్టీలకు విరాళాలు అందించేందుకు 2017-18 బ్జడెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. 2018 మార్చి 1 నుండి 10 వరకు మొదటి విడత బాండ్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జూన్ 29 నుండి ఇది పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెయ్యి రూపాయల నుండి కోటి విలువ చేసే బాండ్లను విడుదల చేస్తుంది. ఎవరైనా ఈ బాండ్లను ఎంత మొత్తంలోనైనా కొని తమకు ఇష్టమైన పార్టీకి అందించవచ్చు. రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం నమోదైన రాజకీయ పార్టీలు ఈ బాండ్ల నుండి విరాళాలు పొందవచ్చు. ఈ బాండ్లను ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో విడుదల చేస్తారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మరో 30 రోజులు అదనంగా అందుబాటులో ఉంచుతారు. ఈ ఏడు సంవత్సరాల్లో 30 సార్లు 28 వేల బాండ్లను విడుదల చేశారు. వాటి మొత్తం విలువ రూ.16,437 కోట్లు.తమకు ఇష్టమైన పార్టీకి నేరుగా విరాళం ఇవ్వొచ్చు కదా. ఈ బాండ్లను కొనడం, ఇవ్వడం ఎందుకనే సందేహం వస్తుంది. ఎవరి నుండి ఎంత మొత్తం విరాళాలు అందాయో ఆ వ్యక్తులు, సంస్థల పేర్లు ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తెలిపే విధానం గతంలో వుండేది. దీనివల్ల పారదర్శకత లోపించిందని, అందుకు ఎన్నికల బాండ్లు పరిష్కారమని బిజెపి వాదించింది. అయితే ఈ విధానం ప్రకారం కొన్నవారి పేర్లు, తీసుకున్న పార్టీల పేర్లు ఎక్కడ నమోదు కావు. నల్లడబ్బును వెలికితీయడానికి రూ.500 నోట్లు రద్దు చేసి రూ.2,000 నోట్లను ప్రవేశపెట్టడం, పారదర్శకత చాటున ఎలక్టోరల్ బాండ్లు తెచ్చి రూ. వేల కోట్లను తమ ఖాతాల్లో వేసుకోవడం దీని ఉద్దేశం. ఎన్నికల బాండ్ల ప్రవాహానికి ఏ ఆటంకాలు లేకుండా ఉండేందుకు అనేక చట్టాలకు సవరణలు చేశారు.ఉదా: కంపెనీలు తమ రాజకీయ విరాళాల వివరాలను బ్యాలెన్స్ షీట్‌లో రాయాల్సిన అవసరం లేకుండా కంపెనీల చట్టానికి 2013లో సవరణలు తెచ్చింది. విదేశీ సంస్థలు కూడా విరాళాలు అందించేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి సవరణలు చేసింది. ఈ ఎన్నికల బాండ్ల పథకం అమలు కావాలంటే పార్లమెంట్ ఆమోదం కావాలి. రాజ్యసభలో బిజెపి కి పూర్తి మెజారిటీ లేదు. అందుకోసం దొడ్డిదారిన ఈ పథకాన్ని బ్జడెట్‌లో మనీ బిల్‌గా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా ఆమోదించుకున్నారు. సేవా దృక్పథంతో నడిచే అనేక స్వచ్ఛంద సంస్థలు బిజెపి పాలనా కాలంలో మూతబడ్డాయి. ఈ సంస్థలపై తనిఖీలు, వేధింపులు, దుష్ప్రచారాలు పెరిగాయి. ఇప్పటి వరకు అమ్మిన ఎన్నికల బాండ్లలో కోటి రూపాయల విలువ చేసే బాండ్లు 54 శాతం, పది లక్షల బాండ్లు 41 శాతంగా ఉన్నాయి. ఇందులో అత్యధికం బిజెపి ఖాతాలోకి చేరాయి. అధికారంలో ఎవరుంటే వారి ఖాతాల్లోకి ఈ ఎన్నికల బాండ్లు వెళతాయి. మన రాష్ట్రంలో తెలుగుదేశం, వైసిపిలకు అందిన ఈ విరాళాలు అధికారాన్ని బట్టి అందాయి.

ఇక, ఈ విదానం ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రమాదంలో పడేసింది. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజాభిప్రాయం. అందుకే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన పాలించేది ప్రజాస్వామ్యం అన్నారు. ఈ పక్రియ ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తాము చేసే పనుల ద్వారా, ఎన్నికల సమయంలో ప్రకటించే ప్రణాళికల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తమవైపు ఆకర్షిస్తారు. అయితే పాలక పార్టీలు ఎప్పుడూ ప్రజలను, వారి అభిప్రాయాలను గౌరవించడం, ప్రజలకు తాము సేవకులమనే విషయాలను చాలాకాలం క్రితమే మరచిపోయారు. అందుకే ఎన్నికలంటే డబ్బులు పెట్టి ఓట్లు కొనడంగా మార్చివేశారు

# ఉత్పత్తుల గురించి ఉన్నది ఉన్నట్టు చెప్పే డిజిటల్ సామాజిక కార్యకర్త

యూట్యూబ్‌లో వీడియోలు పెడితే ఎంత వస్తుంది? ఎవరికి ఎంత వస్తుందో తెలియదు కానీ. నితిష్ రాజ్‌పుత్ నెలకు 25 లక్షలు సంవత్సరానికి మూడు కోట్లు వస్తాయి. సామాజిక అంశాల పై విస్తృత సమాచారం అందిస్తూ అతడు చేసే వీడియోల వల్లే ఈ ఆదాయం. వ్యాపార వాణిజ్య సంస్థలు తమ బ్రాండ్ పేరు కోసం పెద్ద పెద్ద సెలబ్రిటీలతో ఎలా యాడ్స్ చేయిస్తాయో నితిష్ రాజ్‌పుట్ తన 30 నిమిషాల వీడియోలో వాటి గురించి వివరిస్తాడు. ఎలాగైతే ఆల్కహాల్ కంపెనీలు తమ బ్రాండ్ ప్రచారం కోసం మంచి నీళ్లు, మ్యూజిక్ సీడీలను తమ బ్రాండ్‌తో యాడ్స్ చేస్తాయో... పాన్ మసాలా కంపెనీలు కూడా అదే దారిలో సినిమా స్టార్స్‌ను పెట్టి లాఘవంగా 'ఇలాచీ', 'గులాబ్' అంటూ దొంగ యాడ్స్ చేస్తాయని వివరిస్తాడు. అమ్మేది మాత్రం పొగాకు ఉత్పత్తులనే అని తెలుపుతాడు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల్లో నేరుగా ప్రభుత్వం ఎలా భాగస్వామ్యం అయి ఉందో కూడా చెప్తాడు. ఇంత సవివరంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా దాదాపుగా రాయదు. అందుకే నితిష్ రాజ్‌పుట్ వీడియోలకు అంత డిమాండ్.అన్ని వైపుల సమాచారంనితిష్ రాజ్‌పుట్ 2020లో తన పేరు మీద 'నితిష్ రాజ్‌పూట్ యూట్యూబ్ చానెల్'ను మొదలుపెట్టాడు. అందులో తనే మాట్లాడుతుంటాడు. ఏం మాట్లాడతాడు? ఒరిస్సాలో ట్రైన్ యాక్సిడెంట్‌కు కారణాలేమిటి? మణిపూర్‌లో ఏం జరుగుతోంది? ఖలిస్తాన్ ఉద్యమంలో వాస్తవం ఎంత? తాలిబన్‌లంటే ఎవరు? క్రెడిట్ కార్డ్స్‌లో మోసం ఎలా జరుగుతుంది... ఇలాంటి అంశాలతో వీడియోలు చేస్తాడు. అయితే ఇవి పైపైన చేసే వీడియోలు కాదు. దాదాపు పరిశోధనాత్మక జర్నలిజం స్థాయిలో ఉంటాయి.తీసుకున్న అంశంలో ఏదో ఒక పక్షం వహించకుండా అన్ని పక్షాల వైపు నుంచి సమాచారాన్ని రాసి పోస్ట్ చేస్తాడు. అంతే కాదు చరిత్రలో జరిగిపోయిన కొన్ని ఘటనలను కూడా వివరిస్తాడు. ఉదాహరణకు ఇజ్రాయిల్- పాలస్తీనాల మధ్య గొడవ. ఇలా ఒకటనేముంది మ్యూచువల్ ఫండ్స్ దగ్గరి నుంచి స్టాక్ మార్కెట్ పాఠాల వరకూ అన్నీ చెబుతాడు. అందుకే రెండేళ్ల



కాలంలోనే అనూహ్యమైన విజయం సాధించాడు. ఉత్తరప్రదేశ్ కుర్రాడునితిష్ రాజ్‌పుట్ ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ అనే చిన్న ఊళ్లో పుట్టాడు. ఇప్పుడు అతనికి 33 ఏళ్లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బి.టెక్. చేసి ఐ.టి. కంపెనీల్లో పని చేశాడు. కాని తనకంటూ ఒక సొంత అస్తిత్వం, ఆర్థిక అంతస్తు ఉండాలని ఆశించి 2020లో వీడియో చానల్ ప్రారంభించాడు. సగటు మనిషికి నిత్యం కనిపించే విషయాలే లోతుగా తెలియచేయడం అతడు ఎంచుకున్న ఫార్ములా.ఉదాహరణకు బిట్‌కాయిన్ కథా కమామిషు ఏమిటి అనే వీడియో చూస్తే దాని గురించి మనకు దాదాపుగా ఓ సమగ్ర అవగాహన వస్తుంది. ఎయిర్‌పోర్ట్‌లు ఎలా ఆదాయం గడిస్తాయి అనేది అతని మరో వీడియో. బాలీవుడ్‌లో భారీ సినిమాలు ఎ÷-లాప్ అయినా డబ్బులెందుకు వస్తున్నాయి అనేది మరో వీడియో. స్పష్టంగా, డేటా విజువల్స్‌తో మంచి ఎడిటింగ్‌తో అతను ధారగా చెప్పుకుపోతాడు. 50 లక్షల ఫాలోయెర్లునితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్ చానల్‌కు 35 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఇవన్నీ కలిపి మొత్తం 50 లక్షల మంది అతణ్ణి ఫాలో అవుతున్నారు. నితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ చేసిన వీడియోలకు 25 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోల్లో యాడ్స్ ప్లే అవుతాయి కనుక యూట్యూబ్ నుంచి అలాగే ప్రొడెక్ట్స్ ప్రమోషన్ వల్ల నెలకు అతడు 25 లక్షలు సంపాదిస్తున్నాడు. సంవత్సరానికి 3 కోట్ల ఆదాయం గడిస్తున్నాడు. రెండేళ్లల్లో సాధించిన విజయం అంటే ఆశ్చర్యమే.

# లేని రోగాన్ని ఉన్నట్టుగా నిర్ధారించిన ప్రభుత్వ పరిశోధనకేంద్రం

**- మందుల కారణంగా అనారోగ్యం పాలైన వృద్ధుడు**
**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి**
**- పోలీసు, సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితుని కుమారుడు**

పాలకుర్తి, ఫిబ్రవరి 19(జర్నలిస్ట్ వార్త): నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఓ బాధితుడు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వైద్యశాఖ ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మొలుగూరి వీర సోమయ్య అనే వృద్ధుడు దగ్గు, జ్వరం వచ్చిందని పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించారు. ఆయన పరిస్థితి గమనించిన వైద్యులు జనగామ లోని పరిశోధనకేంద్రం (ల్యాబ్ ) వెళ్లి పరీక్షలు చేసుకుని రమ్మన్నారు. భయాందోళనకు గురైన వీర సోమయ్య జనగామలోని ప్రభుత్వ ల్యాబ్ కి వెళ్లి పరీక్షలు చేయించుకుని, పరీక్షలు చేసిన రిపోర్ట్స్ చేత పట్టుకుని తిరిగి పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి



చేరుకున్నారు. ల్యాబ్ వారు ఇచ్చిన రిపోర్ట్స్ వైద్యులకు అందజేశారు. ఆ రిపోర్ట్స్ గమనించిన వైద్యులు ఆ బాధితుని టీబి వ్యాధి సోకినట్లు నిర్ధారణ చేశారు. అనంతరం పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు అతనికి టీబి వ్యాధికి చెందిన మందులు వాడమని సూచించారు. వారు చెప్పిన ప్రకారం ఆ మందులను వాడుతూ వారం రోజులు గడిచింది. దీంతో అతని ఆరోగ్యం మరింత క్షీణించి, కనీసం ఊపిరి తీసుకునే పరిస్థితి లేక పోయింది. పరిస్థితి చూడలేని వీర సోమయ్య కుటుంబ సభ్యులు వరంగల్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం వీర సోమయ్యకు టిబి వ్యాధి లేదని స్పష్టం చేశారు. ఈ మందులు వాడటం వల్లనే తనకు మరింత ఆరోగ్యం క్షీణించినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. దీంతో బాధితుని కుమారుడు మొలుగూరి యాకయ్య తెలంగాణ ఉద్యమకారుడు సంబంధిత అధికారులను తన తండ్రికి ఎందుకిలా చేశారని ఆసుపత్రికి వెళ్లి వైద్యులను ప్రశ్నించారు. సరియైన సమాధానాలు చెప్పకుండా ఆసుపత్రి వైద్యులు దాటవేస్తున్నారని యాకయ్య ఆరోపించారు. తన తండ్రికి లేని రోగం ఉన్నట్టుగా నిర్ధారించిన ల్యాబ్ పై, లేని రోగానికి మందులు ఇచ్చిన పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయనున్నట్లు యాకయ్య తెలిపారు. తన తండ్రి ప్రస్తుతం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు యాకయ్య తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రభుత్వ వైద్యాధికారుల తీరును ఉన్నతాధికారులకు పిర్యాదు సమర్పించి, న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు.

# రేవంత్ మంత్రివర్గ విస్తరణ

**- కోదండరామ్ కు ఛాన్స్, లిస్టులో..!!**



మంత్రివర్గ విస్తరణ దిశగా సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నారు. ఈ సాయంత్రం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. పార్టీ నాయకత్వంతో సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ..ఎంపీ అభ్యర్ధుల పైన రేవంత్ హైకమాండ్ చర్చించనున్నారు.త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనుండటంతో మంత్రివర్గంతో పాటుగా నామినేటెడ్ పదవుల భర్తీ చేయాలని నిర్ణయించారు. లోక్ సభ అభ్యర్దుల విషయంలోనూ ఇప్పటికే ఒక జాబితా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇక, మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ దక్కేదెవరనే చర్చ మొదలైంది.రేవంత్ ఢిల్లీ టూర్: మరి కొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ సమయంలోనే బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పైన ప్రచారం మొదలైంది. ఇటు రేవంత్ అలర్ట్ అయ్యారు. పాలనా పరంగా వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇదే సమయంలో ఎన్నికల షెడ్యూల్ కు ముందుగానే మంత్రివర్గ విస్తరణతో పాటుగా నామినేటెడ్ పదవుల భర్తీ పూర్తి చేయాలని భావిస్తున్నారు.ఇందు కోసం పార్టీ హైకమాండ్ తో చర్చించి అనుమతి తీసుకొనేందుకు సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్తున్నారు. తెలంగాణ మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. ఇప్పటికే రేవంత్ తన మంత్రివర్గంలో కొత్త వారి జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ జాబితాకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర వేస్తే వెంటనే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉంది.

# ఎన్నికల తరువాత షర్మిల పరిస్థితి ఏమిటి?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చె÷-లలెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది.జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రొజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవకపోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదూ చంద్రబాబు గెలిచారు




అనుకుందాం. అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? వైకాపాలో మిగిలినవారు ఏమన్నా నేరుగా వెళ్లి కాంగ్రెస్ లో కలిసిపోతారా? కాదు కదా? మరింక అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? నా వల్లే కేసీఆర్ ఓడారు అని తెలంగాణలో చెప్పుకున్నట్లు ఆంధ్రలో కూడా ఒకటి రెండు సార్లు చెప్పడానికి మినహా మరెందుకు వుండదు. కాదూ అంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మంచి చేసుకుని, కర్ణాటక, తెలంగాణలో ఏవైనా పనులు జరిపించుకోవచ్చు.

కానీ ఇక్కడో సమస్య వుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఓడిపోయిన తరువాత సింపుల్‌గా పిసిసి అధ్యక్షులను తీసి పక్కన పెట్టడం అన్నది కాంగ్రెస్ కు అలవాటు. అది గమనించి షర్మిల ముందుకు వెళ్లాల్సి వుంటుంది.

# ఆమె అలసిపోయేదే కాదు. రష్మికపై మృణాల్ కామెంట్స్!



%సొంత ఇండస్ట్రీలో కొన్నేళ్ల క్రితం ఎంటర్ అయ్యి%ా% అక్కడ సరైన రిసెప్షన్ లేకపోయినా టాలీవుడ్‌కి వచ్చిన తర్వాత స్టార్ స్టేటస్ పొందిన హీరోయిన్లు చాలామందే ఉన్నారు.

ఇన్నేళ్ల కెరీర్‌లో ఎప్పుడూ చూడని స్టార్ బజ్ పొందుతుంటారు ఆ నాయికలు. అలాంటి వారిలో మృణాల్ ఠాకూర్ ఒకరు. ఎప్పుడో పదేళ్ల క్రితం మరాఠీ ఇండస్ట్రీలో కెరీర్ ప్రారంభించిన ఆమె ఇప్పుడు అంటే తెలుగులో తొలి సినిమా సుమారు 10 ఏళ్ల తర్వాత మన దగ్గర స్టార్ హీరోయిన్ అయ్యింది. ఈ క్రమంలో ఆమె



గురించి మాట్లాడింది.

'సీతారామం' సినిమా పేరు వినగానే సినీప్రియుల మదిలో మెదిలే అందమైన రూపాలు రెండు. ఒకటి సీతగా చెరగని ముద్ర వేసిన మృణాల్ ఠాకూర్ కాగా, రెండోది అఫ్రీన్‌గా ఆకట్టుకున్న రష్మిక మందన. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అఫ్రీన్ గురించి సీత మాట్లాడింది. ఇప్పుడు ఆ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వృత్తిగతంగా రష్మిక, దుల్కర్‌లను స్ఫూర్తిగా తీసుకుంటానని మృణాల్ ఆ ఇంటర్వ్యూలో చెప్పింది.

'సీతారామం' సినిమా తన జీవితాన్ని మలుపు తిప్పిందని, అందులో తనతో నటించిన రష్మిక, దుల్కర్ సల్మాన్ నుండి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను అని చెప్పింది మృణాల్. సినిమాలు, కథల ఎంపికలో ఎంపికలో రష్మిక చాలా స్పెషల్‌గా ఉంటుందన్న మృణాల్%ా% అఫ్రీన్ పాత్ర చేయాలంటే చాలా ధైర్యం కావాలని చెప్పింది. సెట్‌లో ఎన్ని గంటలు పని చేసినా ఆమెలో (%ఝంప్త్రఎఱఝ%) అలసటే కనిపించేది కాదు అని మెచ్చుకుంది.

ఇక దుల్కర్ సల్మాన్‌కు మంచి పాత్ర దొరికితే భాష ఏదైనా వెంటనే ఒప్పుకోవడం మనం చూసుంటాం. అది ఆయనకు సినిమా పట్ల అంకితభావానికి నిదర్శనం అని చెప్పింది. అందుకే తన జీవితంలో ఇద్దరినీ స్ఫూర్తిగా తీసుకొని సినిమాలను ఎంచుకుంటున్నాను అని చెప్పింది మృణాల్. ప్రస్తుతం ఆమె విజయ్ దేవరకొండతో 'ఫ్యామిలీ స్టార్' సినిమా చేస్తోంది. ఇది కాకుండా మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి అంటున్నారు. వాటిలో మెగాస్టార్ చిరంజీవి 'విశ్వంభర' ఉందని టాక్.





# మహాశివరాత్రికి వస్తున్న అజయ్ దేవగన్ 'షైతాన్'

బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్, కోలీవుడ్ నటులు ఆర్ మాధవన్, జ్యోతిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షైతాన్'. ఈ సినిమాకు క్వీన్, సూపర్ 30, గుడ్ బై లాంటి చిత్రాలను తీసిన వికాస్ బెహల్ దర్శకత్వం వహిస్తున్నాడు.

ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను మహాశివరాత్రి కానుకగా మార్చి 08న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా అజయ్ దేవగన్ కొత్త పోస్టర్ విడుదల చేశారు. చేతబడులు ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. వెకేషన్ కోసం మారుమూల గ్రామానికి వెళ్లిన ఓ కుటుంబం.. అపరిచిత వ్యక్తి కారణంగా చిక్కుల్లో పడుతుంది.

అతను ప్రయోగించిన బ్లాక్ మ్యాజిక్ నుంచి ఆ కుటుంబం ఎలా బయటపడింది అనేది అసలు కథ. జియో స్టూడియోస్ సమర్పణలో అజయ్ దేవగన్, జ్యోతి దేశ్‌పాండే, అభిషేక్ పాఠక్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# అలసిపోతేనే మంచి అనుభవమట.

ఇండియన్ సినిమాలో బోల్డ్ యాక్టర్స్ అంటూ కొంతమంది ఉంటారు. వీళ్లు సినిమాల్లో బోల్డ్ పాత్రలు చేయడమే కాదు%ా% బయట కూడా అలానే మాట్లాడుతుంటారు. అలాంటివాళ్ల నుండి వచ్చే మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటాయి.

ఇలాంటి వారిలో శ్రుతి హాసన్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా సినిమాలోని వివిధ విభాగాల్లో తనకుంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ఆమె తన కెరియర్ గురించి మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్లు చేసింది.

అలసిపోయిన భావం కలగనప్పుడు ఆ రోజు ఎదురైన అనుభవం సరైనది కాదు అని అనుకుంటాను అంటూ ఆసక్తికర కామెంట్స్ చేసింది శ్రుతి కమర్షియల్ కథా నాయికగా అగ్రతారల చిత్రాల్లో సందడి చేస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య సినిమాలతోనూ మెప్పిస్తోంది శ్రుతి హాసన్. ఈ రెండు ప్రయాణాల్లో మీకు సంతృప్తినిచ్చేది ఏంటి అని అడిగితే.. ఇంట్లో ఉన్నట్లు ఆఫీసులో ఉండలేం.. అక్కడ ఉన్నట్లు ఇక్కడ ఉండలేం. ఇదే సినిమాల విషయంలోనూ వర్తిస్తుంది అని చెప్పింది.

తాను ప్రధాన పాత్రలో నటిస్తున్నప్పుడు ఆ సినిమా సెట్లో ఉండే అనుభవం ఒకలా ఉంటుంది. అలాగే ఇతర తారల చిత్రాల్లో నటించేటప్పుడు అనుభవం వేరేలా ఉంటుంది. అయితే ఈ రెండింటిలోనూ తన కష్టం ఎప్పుడూ ఒకేలా ఉంటుందని క్లారిటీ ఇచ్చింది. నటిగా తన పాత్రకు న్యాయం చేయడానికి నూటికి నూరు శాతం శ్రమపడతానని చెప్పిన శ్రుతి అలా కష్టపడి పని చేయడమంటేనే తనకు ఇష్టం అని చెప్పింది.

# మార్చి 22న 'కలియుగం పట్టణంలో'..

టాలీవుడ్‌లో వండర్లు క్రియేట్ చేస్తున్న యంగ్ మేకర్లు కొత్త, భిన్నమైన కథలు, కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలు తీస్తూ విజయాలు అందుకుంటున్నారు. నిజానికి ప్రేక్షకులు సైతం కొత్త తరహా చిత్రాలను ఎక్కువగా ఆదరిస్తున్నారు.

ఇలాంటి తరుణంలో నాని మూవీ వర్క్స్ అలాగే రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న 'కలియుగం పట్టణంలో' అనే ఓ డిఫరెంట్ మూవీ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ మూవీకి కథ, డైలాగ్స్ ,స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి చూసుకుంటున్నారు.

రమాకాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో చిత్రా శుక్లా మరో ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదని సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా ఈ చిత్రాన్ని రూపొందించామని దర్శక నిర్మాతలు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది, కడప జిల్లాలోనే షూటింగ్‌ను ఫినిష్ చేశారు.

45 రోజుల కాల వ్యవధిలో సినిమా షూటింగ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తి చేశామని, అందుకు




సహకరించిన యూనిట్‌కు థాంక్స్ చెప్పారు నిర్మాత. దీంతో ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్న మేకర్స్ త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలు కూడా మొదలు పెట్టనున్నారు. ఎడిటర్‌గా గ్యారీ బీహెచ్ వంటి టాప్ టెక్నీషియన్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. అజయ్ అరసాడ సంగీతాన్ని అందించగా ఆస్కార్ అవార్డ్ గ్రహీత చంద్రబోస్, భాస్కర భట్ల వంటి వారు పాటలకు సాహిత్యాన్ని అందించారు. చరణ్ మాధవనేని కెమెరామెన్‌గా పని చేశారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర ప్రమోషనల్ కార్యక్రమాలను చేపట్టనున్నారు.